"యమ్బి రాఘవయ్య బి ఏ. —సూపరిం టెండెంటు (పోలీస్ ఆర్బిడి) అని చక్కగా పెయింటు వెయ్యబడ్డ బోర్డు తాలూకు గేటు దగ్గర ఆగిపోయారు మిత్రద్వయం.

—ఇల్లు చూట్టానికి అధునాతనంగావుంది. వరండాలో సోఫాసెట్టు కొట్టొచ్చినట్టుంది గేటులోపల క్రోటన్సు ముచ్చటగా వుంది. సాయంత్రం నాలుగున్నర ప్రాంతాలు. ఆ యింటి రేడియోనుంచి "ఏలి మేఘాంలో......గాలి కెరటాలలో" చక్కటి తెలుగు పాట ప్రసారమవుతోంది.

"హూ......శవెళ్ళు. వాతావరణం బాగుంది" అన్నాడు గుర్నాథం.

"భయమంటావా?" పార్వతీశానికి గుండెల్లో భయం లబ్‌డబ్ రొద చేస్తోంది. చేతిలో యున్న ఉప్పను కార్డు రెపరెపలాడుతోంది.

"ఇంతదూరమూవచ్చి యింకా అడుగుతావేం! వెళ్ళక "భుజం పట్టుకు తోశాడు గుర్నాథం. ఆ వూపుకు గేటుమీదపడబోయి తమాయించుకొని నిలబడ్డాడు పార్వతీశం. మళ్ళీ ఒకసారి గుర్నాథం



ఉషారాణి చూపు తిన్న
విసురుగా పరాసరి వచ్చి అ
హృదయంలో "ఛుస్సు
దిగింది. తియ్యటి బాధ
అతని హృదయం అబ్బా అ
ఆమె వెళ్ళిపోయిన తరువా

"ఆదివిష్ణు"

వైపు బిక్కు బిక్కుమంటూ తప్పదన్నట్టు చూశాడు గుర్నాధం కళ్ళెర్ర చేశాడు. 'వెళ్ళక పోతే కాళ్ళిరిగదంతా' నన్న సందేశం ఎరుపెక్కిన కళ్ళ ద్వారా పంపాడు.

ఎక్కడ్నుంచో తెచ్చుకున్న ధైర్యంతో గుండె వడకు బ్రేకువేసి గేటు తెరిచాడు పార్వతీశం. దేవుళ్ళందర్నీ పేరు పేరునా తలచుకొంటూ మెట్లెక్కుతున్నాడు. చివరి మెట్టెక్కబోయేంతలో లోప ఉన్న కుక్క 'భౌ' మని పలకరించింది. అంతే—

ఒక్కదూకులో హౌరామెయిల్లా రయ్యిని వెనక్కు పరుగెత్తి గుర్నాధాన్ని గట్టిగా వాటేసు కొన్నాడు పార్వతీశం. అతని స్థితికి జాలి చెందిన గుర్నాధం పార్వతీశం భుజంతట్టి ధైర్యం చెప్పాడు. "వెధవ కుక్కలకే భయపడితే లాభం లేదురా అబ్బీ!" హెచ్చరించాడు.



"కుక్కలంటే నాకు భయంరా" నీరసంగా జవాబిచ్చాడు.

"అయితే పద నీ వెనకాల నేనూ వస్తా" నంటూ పార్వతీశాన్ని అనుసరించాడు గుర్నాధం. ఇద్దరూ గుమ్మం చేరుకున్న తర్వాత

"ఏవండీ!"—అనే మాటని పదిసార్లు లోపల రిహార్సిల్సు వేసుకొని, ఎలా అంటే సరిపోతుందో చూచుకొని—ఆ ముక్క నిమిషం తర్వాత అన్నాడు పార్వతీశం. మళ్ళీ కుక్క 'భౌ' మంది. మాట పూర్తయింది కాబట్టి సరిపోయిందిగాని లేకపోతే యిప్పుడు చలిజ్వరంలాంటి వణుకు మాటకు కూడా పట్టుకుంటె ఏమై వుండేది?

"ఎవరూ" అంటూ, చేతి గాజులు గలగల మంటూండగా బయటకొచ్చారు.

పార్వతీశం గబుక్కున తలవంచుకొని (ఆమెని చూట్టానికి ధైర్యం చాల్లేదు) రాత్రి కంఠతా పట్టిన నాలుగు ముక్కలూ దంచేస్తున్నాడు. "ఇన్నాళ్ళూ మన అభిమానం చూరగొన్న శ్రీ మణి విశ్వనాధంగారు మరోచోట ఉద్యోగం లభించటం వల్ల మనల్నందర్నీ వదలి వెళ్ళిపోతున్నారని మనకందరికీ తెలుసు. మనకందరికీ తెలుసు....మనందరికీ తెలుసు. (సరిగ్గా యిక్కడె ఆగిపోయాడు. తర్వాతి ముక్క గుర్తుకురాక యిబ్బందిపడి, స్వంత మాట లుపయోగించటానికి చేతగాక భయపడి, ఇన్విటేషన్ చేతిలో పెట్టటం లాంటిది చెయ్యాలంటే వణుకుపడి ఇలా చాలా 'పడి'లూ పడుతున్నాడు పార్వతీశం) వచ్చినావిడ ఫక్కుమని నవ్వేసేసరికి చచ్చి పట్టు ఫీలయ్యాడు. వచ్చినావిడ అన్నారు.

"మీ రొచ్చింది అమ్మాయి కోసమా" మాటాడేది 'అమ్మాయి' కాదేమోనన్న అనుమానంతో తలెత్తి చూశాడు పార్వతీశం. అమ్మాయి 'అమ్మ' గారని తెలియంగానే సిగ్గుతో తలదించాడు.

పార్వతీశం అవస్థ చూచిన గుర్నాధం మాటాడక తప్పిందికాదు. "మా లెక్చరర్‌గార్కి మరొక ఉద్యోగం దొరికిందండి. ఆయనవెళ్ళిపోతున్నారు. మా క్లాసంతా ఆయనకు 'సెండాఫ్ పార్టీ యివ్వాలని నిశ్చయించుకొన్నాం. ఉషారాణిగారికి యిన్విటేషను యివ్వటానికి వచ్చాం"

"అలాగా నాయనా! అమ్మాయ్ వాళ్ళ చిన్నాన్న గారింటికి వెళ్ళింది. రేపో ఎల్లుండో వస్తుంది"

"పోనీలెండి. వచ్చింతర్వాత యీ కార్డు యివ్వండి" అంటూ పార్వతీశం తాలూకు శిలాప్రతిమ మంచి కార్డుతీసి ఆమెకిచ్చాడు గుర్నాధం. ఇచ్చింతర్వాతవస్తామని సెలవుతీసుకొని బయటుపడ్డారు మిత్రులు.

కొంతదూరం నడిచారు. మాటల్లేవు యిద్దరి మధ్య.

"ఛీ. ఛీ. నువ్వు అబ్బాయివికావురా" ఉన్నట్టుండి గుర్నాధం యీసడింపుగా అన్నాడు. పార్వతీశం మారుమాటాడకుండా నడుస్తున్నాడు.

"వెధవ సిగ్గూ నువ్వూను. ఆవిడేమన్నా కొరుక్కుతింటుందా! సరిగ్గా మాట్లాడితే నీనోటి ముత్యాలు రాలిపోతాయా! ఎంత అవమానం! ఎంత అవమానం!" గుర్నాధానికి ఎంత అవమానం జరక్కపోతే యింతగా ఫీలవుతాడు. "స్పైగా ఉషారాణిని ప్రేమిస్తున్నానని దీర్ఘాలు తీస్తావ్. ఇలా

గ్గైతే నీ ప్రేమ నడిగంగలో కలిసినట్టే" గుర్నాథం తినుక్కున్నాడు.

"మరి నన్నేం చెయ్యమంటావురా! ఆ వెధవ కుక్క మొదటగానే హడలుగొట్టేసిందాయె" పార్వతీశం తగ్గుస్థాయిలో సంజాయిషీ చెప్పుకొన్నాడు.

"ఏడ్వలేకపోయావ్—"

"ఆ.....అంతపనీ జరిగేదే. నువ్వు గనక సమయానికి మాటందుకోకపోతే బావురుమని యేడ్చేవాడ్ని" గుర్నాధాన్ని 'కూల్' చెయ్యటం మొదలెట్టాడు. "అలాపోయి కాఫీ తాగొద్దాంరా!" ఇప్పుడొద్దన్నా రెక్కపట్టుకు లాక్కుపోయాడు గుర్నాధాన్ని.

కాఫీ తాగి పార్కులో కూర్చున్నారు మిత్రులిద్దరూ. చర్చ ప్రారంభమయ్యింది.

"వరేయ్ పారూ! నువ్వు ప్రేమిస్తున్నానని చెప్పుకొనేముందు నీకు దమ్ములంటూ వుండాలి. అమ్మాయిని చూడంగానే కాళ్ళు దడ ప్రారంభమయ్యే నీలాటి చచ్చు సన్యాసికి యీ ప్రేమాగీమాలతో పనేవిటోయ్" సిగరెట్టు పొగ రింగులుగా వదుల్తూ అన్నాడు గుర్నాధం.

"గురూ! అమ్మాయిని చూడంగానే భయమంటే నేనొప్పుకోను. ఇంతకుముందు నే నెంతమందమ్మాయిల్ని చూచానో నీకేం తెలుసు. అయితే ఉషారాణిని ప్రేమిస్తున్నాగనక, ఆమంటే మొదట్నుంచీ కొంత భయమూ కొంత గౌరవమూ వున్నది గనకా—ఆమెతో మాటాడ్డమంటే జంకువుడుతుంది—" పార్వతీశానికి గుర్నాథం కామెంటుకి చెడ్డకోపం పుట్టుకొచ్చింది.

"ఉషారాణితో మాట్టాడ్డమంటే భయమన్నావ్, కొంత బాగుంది. వాళ్ళమ్మగారితో నీకేం మాటాడటానికి దొబ్బుడాయీ?"

వెలక్కాయ కొనుక్కొని కొరుకుతూంటే గొంతుకడ్డుపడినట్లు ఫీలయ్యాడు పార్వతీశం.

"ఆవిడకే జవాబివ్వలేనివాడవ్, వాళ్ళ నాన్నగారి కేమిస్తావ్ ? అసలే పోలీసాఫీసరు. ఆ—అంటే పదమూడని పేగుల్లెక్కెట్టేస్తాడు. ఆ పిల్ల కావాలంటే—ముందుగా నీకు కొంత ధైర్యం కావాలి. కాబట్టి యికనుంచైనా ధైర్యంగా ఉండు. లేదూ వాళ్లంతా నిన్ను వట్టి వాజమ్మకింద జమ కట్టి పారేస్తారు జాగ్రత్త!" గుర్నాధానిక్కూడా సూపర్నెంటు రాఘవయ్యగారంటే తగని భయం.

"అల్లాగే—" నన్నాడు పార్వతీశం.

"అంటే సరిపోదు. ప్రయత్నం కావాలి—కుర్రాడివి. అందగాడివి. నీ కేరాఁ 'కో' అనాలేగాని కోటిమంది అమ్మాయిలు నీముందు క్యూలో నిలబడి నన్ను వరించు నన్ను వరించుమని వేపుకుతింటారు. యన్టీ రామారావు స్టారుబాగుండి సినీ ఫీల్డులో నీకు ఛాన్సు లేకపోయిందిగాని లేకపోతేనా—"

"అబ్బ వూరుకోరా గురూ!" పార్వతీశం మొహమాటం ఎద్దెటు.

"ఇదంతా యెందుకు చెపుతున్నానంటే ఉషారాణికి నువ్వు తగిన వరుడవని మీనాన్న రిటైర్డు డిప్టీ కలెక్టరు. ఆస్తి పాస్తులు చూస్తే తినేవాళ్లుండాలేగాని పదితరాలవరకూ యిబ్బందుండదు. ఇన్ని క్వాలిఫికేషన్లుండి గూడా భయపడుతున్నావంటే నాకు నచ్చలా!"

గుర్నాధం చెప్పేదంతా నిజమని నమ్మిన పార్వతీశం వున్నపళంగా ఉబ్బి తబ్బిబ్బైపోయాడు. 5½ అడుగుల మనిషి ఆరడుగులైపోయాడు. 32"—34" ల ఛాతి 38"—40" లైపోయింది. కండరాలన్నీ ఉక్కుమేడ్లైపోయాయి. ఆ పరిస్థితిలో ధారాసింగు గనక అలా షికారు వెడుతూ పార్వతీశాన్ని చూచాడంటే—కాళ్ళకు బుద్ధి చెప్పక మానడు.

గుర్నాధం పార్వతీశాన్ని—అతని అవతారాన్ని గమనించినవాడై తిరిగి చెప్పటం మొదలెట్టాడు

"మనిషన్నవాడు సాధించనిదేముంది? టెన్సింగు ఎవరెస్టెక్కాడు. గగారిన్ రోదసీయానం చేశాడు. అలాంటిది ఆఫ్టరాల్ ఒకమ్మాయి మనస్సు గెలవటానికి మనిషైన నువ్వు ప్రయత్నం చేస్తే యెంత? నేనన్నదాంట్లో తప్పేమన్నావుంటే చెప్పు" గుర్నాధం ఆగాడు.

"పదహారణాల పచ్చి నిజం"

"బలేవిట్టు. (చచ్చువిట్టని గుర్నాధం లోపలనుకొన్నాడు) ఇలాటి విట్టులు కాసిని జేబిలో వేసుకొని ఉషారాణి వెడుతూండగా నాలుగైదు రాళ్ళిసిరినట్టు విసురు. చాలు.....కిసుక్కున నవ్వి నువ్వే నచ్చావంటుంది"

"గురూ! నిజంగా నువ్వు నాకు సారధివిరా!"

"ఏంలాభం. నే చెప్పిందొక్కటైనా చేస్తేగా" చప్పరించాడు గుర్నాధం.

"అదేమిట్రా అలా అంటావ్! ఉషారాణి తమ్ముడికింతవరకూ నాలుగుంబావలా చాకులేట్లు ఖర్చెట్టాను సూపర్నెంటుగారికి నలభైతొమ్మిది 'విష్'లు చేశాను. అయినా ఫలితం దక్కలేదు" పార్వతీశం తాలూకు అవస్థ చెప్పుకొన్నాడు.

"చూడు పారూ!" సిగరెట్టు దమ్ము పీలుస్తూ అన్నాడు గుర్నాధం.

"ఏవిటి గురూ!" ఆత్రుతగా అడిగాడు పార్వతీశం.

"వెయిటండ్‌సీ అన్నారు పెద్దాళ్ళు. కాబట్టి వేచి వుండటం నీ వంతు. బాణం వేశావ్ తగుల్తుందా సరేసరి—లేదా—మరోటి. దేనికైనా సహనం కావాలోయ్"

"ఈ కాకాలతో పనయ్యేది కాదేమోరా గురూ! ఆ ముసలాడు ఘటికుడిలా వున్నాడు. నువ్వన్నట్టు పోలీసాడాయె. నే నిన్నిసార్లు 'విష్' చేశానా 'ఎవరు నువ్వు—ఏం కావాలి' అని మచ్చుకైనా అనలేదు అతని వంతు యిచ్చింది పుచ్చుకోటంలానేవుంది. రోజూ చేతులెత్తి దించటం నాచేతగాదుగాని మరోటేదైనా చెప్పరా!"

"చెప్పటానికి నేను తీరుబడిగా వున్నానా? నాకెన్ని పనులూ. ముందొక 'హాల్గో' (ముళ్ళపూడివారి వాడుక ప్రకారం 'రెండు' రూ. అని అర్థాంతరం) పడేయ్ తర్వాత తీరుబడిగా చెప్తా!" గుర్నాధం ముళ్ళపూడి వెంకటరమణగారి "బుడానందలహరి" అభిమానుల్లో ముఖ్యుడనిపించుకొన్నాడు.

"నా దగ్గరరూపాయిన్నరే వుంది. అంతకీ అర్జంటైతే మరో అర్థ రూపాయి రూంలో యిస్తా"

"సరే—ఏం చేస్తాం పారెయ్" గుర్నాధం చెయ్యిజాపాడు. పార్వతీశం రొక్కం రూపాయిన్నరా అతని చేతిలో పోశాడు.

గుర్నాధం కొత్త సిగరెట్టు ముట్టించాడు. ఆలోచనలతో అయిదు నిమిషాలు కుస్తీ పట్టాడు. ఈలోగా పార్వతీశం భగవంతుడ్ని ప్రార్థించడం మొదలెట్టాడు. "భగవంతుడా వాడి బుర్రలో యింత అయిడియాపోసి నన్ను రక్షించమని" ప్రార్థించటం పూర్తయిందో లేదో "పారూఁ గుడయిడియారా!"

"త్వరగా చెప్పు లేకపోతే ఎవాపరేటవుద్ది"

"పిలు చూచుకొని సూపర్నెంటుగారి కారు కిందపడిపో!— "ఆకాశంవైపు చూస్తూ అన్నాడు గుర్నాధం. పార్వతీశం ఆశ గప్పుమని ఆరిపోయి అణగారిపోయింది. గుర్నాధం చెప్పిన డేంజరయిడియా అతని కళ్ళను తడిపింది—రెండు వేడి వేడికన్నీటి బొట్లు కిందపడ్డాయి.

"ప్రేమించకపోతే మానె! ఈమెకాకపోతే మరొకళ్ళు. అంతేగాని నిక్షేపంలాటి నన్ను అర్జంటుగా వాళ్ళ కారుకింద పడిపొమ్మనడం, ప్రాణం పోగొట్టుకోమనడం నీకేమైనా సబబుగావుందా ? నీ 'హాల్గో' సంభావనకి తగిన ప్రతిఫలమిదా ?" గట్టిగా ఏడ్వబోయి వూరుకొన్న వాడిలాగా తయారయ్యాడు పార్వతీశం.

హోరినీ ! అప్పుడే ఏడుపుమొగం పెట్టావ్ ఛ....ఛ...కారుకింద పడమంటే చచ్చిపొమ్మనా అర్థం.—అబ్బే ! అది కాదురా అబ్బీ ! ఎలా పడితే కొద్ది దెబ్బలు - అంటే ఏ కాలో రాచుకు పోడాల్లాంటి దెబ్బలు—తగుల్తాయో చూచుకొని, సూపర్నెంటుగారు కారు తోలుతున్నప్పుడు సరిగ్గా అదే పొజిషన్లోపడమని నా ఉద్దేశ్యం. గుర్నాధం పార్వతీశానికి నచ్చచెప్పాడు.

"ఒకవేళ ఖర్మంజాలక, మనిషి మొత్తం నాలుగ

కొత్తగా రిటైరయిన ఒక ప్రభుత్వ గుమస్తాతో ఒకడు:

"మీ ముప్ఫై సంవత్సరాల సర్వీసులోను ఏం మిగుల్చుకో గలిగారు?"

గుమాస్తా:- మధ్యాహ్నం ఒంటిగంటాఅయ్యేసరికి టిఫిను, కాఫీ అలవాటు !

వై. యస్. యమ్. (హైదరాబాదు)

స్టైర్ల మధ్య పడితే—" పార్వతీశం బిక్కు బిక్కు మంటూ అడిగాడు.

"నలిగిపోతాడు. వెధవాయ్—చూచుకొని మరీ పడరాంటే, కళ్ళు మూసుకుపడ్డానంటే నేనేం జేసేది."

"ఏమోరా—యీ అయిడియా బొత్తిగా ప్రమాదం! అంత తెగించలేను. కాస్త సులువు మార్గం చెప్పు."

నువ్వు గనక నే చెప్పినట్టు కారుకిందపడితే ఎంత లాభమో నీకేం తెలుసు ?"

"ఈ బాల్డ్విడో సలహో నా కొద్దురా బాబూ!" వెంటనే పార్వతీశం తలకాయ లాంటి వస్తువులో మెరుపులాటి దేదో మెరిసింది కాబోలు—ఇప్పటి వరకూ నీరసంతో వప్పారుతూన్న అతని ముఖం విప్పారింది పద్మంలాగా ?

"వరేయ్—సూపర్నెంటుగారి కసలు కారు లేదురా—" కనీసం చావులాంటి ప్రమాదం తప్పినందుకు సంతోషంగా కేకవేశాడు పార్వతీశం.

"అయితే పోనీ! మరోటి చెప్తా ఓపిక పట్టు" సిగరెట్టు దమ్ము లాగుతూ మళ్లీ ఆలోచనల్లో పడ్డాడు గుర్నాథం.

"ఈ దఫా కాస్త మంచిది చెప్పు. రైలు కిందో, కారుకిందో పడటాల్లాంటివి చెపితే నా 'హల్లో' నా కివ్వాల్సుంటుంది గురూ !" ఖండిషన్ని ఖండించినట్టు చెప్పాడు.

రెండు నిమిషాల తర్వాత గుర్నాథం అన్నాడు.

ఇట్నుంచి వీలుకాకపోతే అట్నుంచి నరుక్కు రమ్మన్నారు. నువ్వు కారుకింద పడకపోతే సూపర్నెంటు పడొచ్చుగా !"

"అలా పడమని ముందుగా నే చెప్పనా !"

"ఛస్ ! నీ అదృష్టవశాత్తూ ఆయన నడుస్తూ నడుస్తూ ఏ కారుకిందో పడబోయే సమయంలో నువ్వాయన్ను రక్షిస్తా వనుకో ! అప్పుడు నీమీద ఆయన ఎంత 'యిది' పెంచుకొంటారో తెలుసా? కావలిస్తే నీలాంటి ప్రాణదాతకు ఆస్తితోబాటు అమ్మాయిని కూడా రాసిచ్చేస్తారు గూడాను. ఏవిటనుకుంటున్నావో ?" గుర్నాథం అయిడియా చెప్పి రెస్పాన్సుగురించి ఎదురు చూచాడు.

"నువ్వు చెప్పింది బాగుంది కాని—ఆయన కారుకింద పడొద్దూ—అదీ నే నుండగా పడాలవాయె. ఆయన కారుకిందపడ్డం మన మనుకొన్నంత త్వరగా జరుగుతుందా. ఆయన పడేదాకా కాచుక్కూచుంటే అవతల ఉషారాణి పెళ్లి కాస్తా జరిగిపోతుంది. ఆ తర్వాత నేనే ఏ రైలు కిందో తల పెట్టాల్సొస్తుంది. నా కిదేం నచ్చలేదోయ్." పార్వతీశం విసుక్కొన్నాడు.

"ఆయన ఒక్క కారుకిందే పడాలని యెక్కడుందోయ్ ? దేనికిందైనా పడొచ్చు. దొంగలు కొట్టొచ్చు. ఇల్లు కాలిపోవచ్చు—యిలాంటి ప్రమాదాలు గట్రా యేవైనా జరుగుతూంటే, నువ్వు ఆదుకొన్నావంటే ఉషారాణి నీకు దక్కిందన్నమాటేగా."

"నువ్వు చెప్పేది బొత్తిగా బాగోలేదోయ్." గుర్నాథం దెబ్బతిన్నాడు.

"వరేయ్—పారూగా. నువ్విచ్చిన అర్ధరూపాయి తక్కువది 'హల్లో' మళ్లీ తీసుకోవాలని అనుకుంటున్నావేమో ! అందుకే నేనేది చెప్పినా 'నచ్చలేదు, బాగాలేదు, కుదర్దు' అవటాని మొదలెడ్తున్నావ్. మంచేతిలో పడ్డది తిరిగెళ్లదు. తెలుసుగా నీకు — ప్రస్తుతానికి యీ సలహో పాటించు. ఇది పనిచెయ్యకపోతే మరెప్పుడైనా మరోటి చెప్తా. సరే—కిశోర్లో ఫస్టానయిన సినిమా ఉంది. వస్తా. రూం తలుపు తెరిచుంచు. మళ్లీ తలుపు తట్టడంనువ్వులేవడం—యిదంతా శ్రమ. ఉదయం కాఫీకి మిగిలిన అర్ధరూపాయీ వాడు" పార్వతీశం మాట వినకుండానే గుర్నాథం సినిమాకు వెళ్లిపోయాడు.

పార్వతీశం లేచాడు. రూంవైపు నడక సాగించాడు. గుర్నాథం ఉన్నకొద్దీ తొక్కుడైపోతున్నాడు. అప్పుజేయడం, తీర్చడం లాంటి విద్యలో ప్రవీణుడు. ముళ్లపూడివారు చెప్పింది తూ. చ. తప్పకుండా ఆచరించగల దిట్ట.

రూమ్మేటు, ప్రాణమిత్రుడు గదా ! తన ప్రేమకోసం యీ చిన్న సలహాల్లాటివి చెప్పక పోతాడానిఅడిగితే 'హల్లో' దక్షిణతోపాటు 'చావడాలు, లాటి సలహాలు చెపుతాడూ—కాసేపు గుర్నాథంమీద కోప్పడ్డాడు.

ఉషారాణిని పార్వతీశం మా గొప్పగా ప్రేమించేశాడు. తన ప్రేమను వెల్లడి చెయ్యటానికి శతవిధాలా ప్రయత్నించాడు. అయినా ఒక్కటి గూడా నెరవేరకపోవడం కేవలం తన దురదృష్టమే ! ఇవ్వాళ మటుకు ఇవ్వేళ ఉషారాణికి స్వయంగా ఇన్విటేషన్ యిద్దామని వెళ్లాడు. క్రితం రెండు రోజుల్నుంచీ ఉష కాలేజీకి రాకపోవడమే పెద్ద అవకాశ మయ్యింది. కాని తీరా ఇంటి కొచ్చింతర్వాత ఉషారాణి లేకపోయె !—

ఏమైనా సరే; ఎలాగైనా సరే ఉషారాణి మనస్సు గెల్చుకోవాలి. అప్పటిగ్గాని తన మనస్సు శాంతించదు.

హోటల్లో భోజనంచేసి, గణపతి కొట్టులో కిళ్లీ వేసుకొని, సిగరెట్టు ముట్టించి రూం కొచ్చాడు పార్వతీశం.

రూంలో లైట్లు వెలిగించి, బట్టలు మార్చుకొని ఫిజిక్సు తెరిచాడు చదువుకోటానికి. పుస్తకంలో పేజీలైతే విసురుగా వెళ్లిపోతున్నాయి గాని మెదడు మాత్రం బొత్తిగా పనిచెయ్యటం మానుకొంది. అలాగే పది గంటల వరకూ చదివాడు. నిద్ర వచ్చేట్టుంది. నడుం వాల్చాడు. కాని నిద్ర స్త్రీయుకు చేసింది కాబోలు రావటం మానుకొంది.

ఆరోజు యింకా గుర్తుంది. ఉషారాణి నవ్విన రోజు ఒక అందమైన రోజు. జీవితంలో మరుపు రాని రోజు ......

రెండు జడలూ వయ్యారంగా కదుల్తూండగా కుడి జడలో ఎర్ర గులాబి మిడిసిపడి, నవ్వు తెలియక నవ్వుతుండగా—చేతిలో పుస్తకాలు పొందికగా పుచ్చుకొని రాజహంసలా కదిలి వెడుతుంది ఉష !—సరిగ్గా ఆమె వెనగ్గా పదిహే నడుగుల దూరంలో నడుస్తున్నాడు పార్వతీశం. ఉషారాణిని మొదటిసారిగా చూడడ మదే !



"రేపు ఒకటో తేదీన నా రెండో భార్య మూడో కొడుక్కి నాల్గో ఏడు వస్తుందండి. మీరు తప్పక సెలవిప్పించాలి బాబుగోరూ!"

ఉషారాణి విసురుగా వెడుతుంది. పార్వతీశం గూడా వేగం పెంచాడు. కొంతదూరం వెళ్లింతర్వాత ఉషారాణి వెనక అలా నడవటం వెంబడించినట్లవుతుందేమోనని ఎవరైనా చూస్తే గేలి చెయ్యగలరని జంకాడు పార్వతీశం. అందుచేతనే అమ్మాయిని దాటిపోవాలని మరీ విసురుగా నడవటం ప్రారంభించాడు. ఉన్నట్టుండి తన కాలికేదో తగిలినట్లయింది మెత్తగా. వంగి తీశాడు. జేబురుమాలు. సెంటు కంపు గుమాయించింది. కర్చీఫ్కు ఒకమూల 'ఉషారాణి' అని అందంగా దారంతో కుట్టివుంది. కర్చీఫిద్దామా, వద్దాని కొంతసేపు తర్జనభర్జన చేసి చివరి కివ్వాలని నిశ్చయించుకొన్నాడు.

"ఏవండీ" పిలిచాడు.

ఆమె వినిపించుకోలేదు.

"ఉషారాణిగారూ!" మళ్లీ పిలిచాడు.

ఆమె బ్రేకు వేసినట్లు ఆగిపోయింది. వెనక్కు తిరిగి ఏమి టన్నట్లు చూచింది. ఆమె ముఖం స్పష్టంగా చూడ్డం జరిగింది. చాలా అందంగా ఉంటుంది ఉష ! ఇంకా చూడ్డంలోనే ఉన్నాడు.

"మీరేగా పిలిచింది ?" — తొంభైమూడు వీణలూ, ఏభైఆరు కోకిలమ్మలూ, ఒన్, టూ, త్రీ అనుకొని కలిసి కూడ పలికినట్టు—వినిపించిం దతనికి ఆమె మాట.

" ...... " మరోసారి మాటాడకూడదూ అంది అతని మనసు.

"మిమ్మల్నే—నన్నెందుకు పిలిచారూ !" అతని కోరిక నెరవేరింది.

"మీ...కర్చీఫ్...కింద పడిపోయింది...తీసుకోండి" అతనిచ్చాడు. ఆమె తీసుకొంది.

"థేంక్సు .... " చిన్నగా నవ్వి, అతనివైపు చూసింది.

ఆ చూపు తూపు తిన్నగా, విసురుగా సరాసరి

వచ్చి అతని హృదయంలో 'ఖస్సు' న దిగింది. తియ్యటి బాధతో అతని హృదయం 'అబ్బా'—అంది. అంతే—ఆమె కదలి వెళ్లిపోవటం గూడా గమనించలేదు పార్వతీశం.

అప్పట్నుంచే అతను ఉషను ప్రేమించాడు. మాటిమాటికి ఆమె చూపుల తూపు తాలూకు బాధ కలుక్కుమంటుంది.

—ఇప్పుడూ అలాగే అనిపించింది. తనముందు మంచొని ఉష కమ్మగా నవ్వినట్టనిపించింది. పార్వతీశం గూడా లీలగా పెదాల మీదుగా నవ్వుకున్నాడు. గట్టిగా నవ్వాలనుకొన్నాడు గాని ఉష తనముందు లేదని తెలుసుకొని ఘొల్లున ఏడిచాడు. తల దిండు తడిచేంతవరకూ, గుండె భారం తీరేంతవరకూ ఏడుస్తున్నాడు. అప్పుడే సినిమా నుంచి తిరిగొచ్చిన గుర్నాధాన్ని సైతం గమనించకుండా ఏడుస్తూనే ఉన్నాడు.

"ఏం జరిగిందిరా !" గుర్నాధం అడిగాడు.

అతన్ని చూచి శ్రుతి పెంచాడు. ఆ కాసేపు పిచ్చివాడై పోయాడు.

"వరేయ్ పారూ ! ఎందుకురా ఏడుస్తావు ?" వోదార్చపోయిన గుర్నాధానిక్కూడా ఏడుపొచ్చినంత పనయింది.

"ఉష రా....ఉష" ఏడుస్తూనే అన్నాడు.

"ఏవయ్యింది. కులాసాయేనా. చెప్పరా బాబూ!" అదుర్దాగా అడిగాడు.

"గుర్తుకొచ్చింది... రా" గావురుమని ఏడ్చేశాడు.

అసలు సంగతి తెలుసుకొన్న గుర్నాధం ఏం చెయ్యాలో తోచక—పారూకు పిచ్చెక్కిందేమోనని భ్రమించి, పారూకంటె మిన్నగా, ఇంటికప్పు లేచిపోయేలా ఏడ్వడం మొదలెట్టాడు.

ఇంటాయన లోపలికి గాబరాగా వచ్చాడు. ఏం జరిగిందని అడిగాడు. గుర్నాధం పరిస్థితి విషమించిందని తెలుసుకొన్నాడు. ఇంటాయన్ను చూడంగానే పార్వతీశం తక్కున ఏడు పాపాడు.

"ఎందుకోయ్ — ఏడుస్తారూ" ఇంటాయన అడిగిందానికి

"మా పారూగాడికి చచ్చిపోయిన వాళ్ల బామ్మ గుర్తుకొచ్చిందటండి" అని సర్ది చెప్పాడు. గుర్నాధం సమయస్ఫూర్తికి సంతోషించి పార్వతీశం మళ్లీ యేడవడం ప్రారంభించాడు.

"ఊరుకో నాయనా .... వూరుకో — పోయిన వాళ్ళు తిరుగొస్తారా ? గుండె దిట్టపరచుకోవాలి మరి" అంటూ సముదాయించి బయటకొచ్చి పార్వతీశం అమాయకత్వానికి నవ్వుకొంటూ యింట్లోకి వెళ్లాడు

"నెధవాయ్—ఏడ్వడం ఎందుకోయ్ ?" పెద్ద మనిషి గూడా వచ్చినందుకు గుర్నాధం కోపగించాడు.

"నువ్వెందు కేడ్చావ్ ?"

"నిన్ను చూచి. విశాఖపట్నం వెళ్లబోతావని, ప్రాణమిత్రుడు అలా వెళ్లిపోవడం యిష్టంలేక ఏడిచా గాని యిక పడుకో. ఎవరైనా చూచారంటే నవ్వగలరు". గుర్నానాధం నడుం వాల్చాడు.

ఆ మర్నాడు సాయంత్రం మిత్రు లిద్దరూ షికారెళ్లారు. గుర్నాధానికి తెలిసిన అప్పారావు ఒకాయన కనుపిస్తే ఆయనతోపాటు వెళ్లిపోయాడు గుర్నాధం.

పార్వతీశం ఒంటరిగా నడక సాగించాడు. కొంత దూరం వెళ్లాడో లేదో—అల్లంత దూరంలో సూపర్నెంటుగారూ, ఉషారాణి కలిసి రావటం చూచాడు. సూపర్నెంటుగారు వయ్యారంగా వాకింగ్‌స్టిక్‌ను వూపుకొంటూ, సిగార్ కాల్చుకొంటూ ఉషారాణికి ఏవో విషయాలు చెప్పి నవ్విస్తున్నాడు.

పార్వతీశం గుండెల్లో దడ ప్రారంభమయింది. గుర్నాధం చెప్పినట్టుగా వీ ళ్లిద్దరూ ఏ కారు కిందనో పడరుకదా !—పడితే ఉషారాణి పడుతుంది. ఎంచాతనంటే సూపర్నెంటుగారు బాగా రోడ్ మార్జినవతల నడుస్తున్నాడు.

అమ్మ బాబో !—వెనకాల కారు కూడా వస్తోంది. ఇంకేముంది. గుర్నాధం వాక్శుద్ధంటూ ఉషారాణి కారుకింద పడితే ? అదేమిటి కారువాడు హారనైనా మోగించటంలా !—ఎలా ?—పోనీ సూపర్నెంటుగారే యివత లుండగూడదూ !

కారొస్తుంది. వచ్చేసింది. వచ్చింది. ఒక్క గజం దూరమే వాసి. అమ్మో—పార్వతీశం గట్టిగా కళ్ళు మూసుకొన్నాడు. తన నేదో తోసినట్టయింది కిందపడ్డాడు.

లేచి, కళ్లు తెరచి చూస్తే రిక్షావాడెవడో గొణుక్కుంటూ పోతున్నాడు. "ఏంటి బాబూ ఆలోసిత్తా నడుత్తే—మాకెలాగా—"

ఉషారాణీ, సూపర్నెంటూ క్షేమంగానే ఉన్నారు. అయితే వాళ్లిద్దరూ నవ్వుతున్నారు (తనను చూచేకాబోలు). ఉషారాణి మరీ పట్ట పగ్గాల్లేకుండా నవ్వేస్తుంది. పార్వతీశానికి మండుకొచ్చింది. అయినా ఏం చెయ్యలేకపోయాడు. ఏమైనా అంటే పర్వతం లాంటి సూపర్నెంటు వూరుకొంటాడా ? పైగా పోలీసువాడాయె — వాకింగ్‌స్టిక్కుతో యిలా అన్నాడంటే ఆలా వెళ్లి మంగినిపూడి సముద్రంలో స్నానం చేసేయగలడు. అందుకనే ఏమీ అనలేకపోయాడు.

తండ్రీ కూతు ళ్లిద్దరూ యింకా నవ్వుకొంటూనే వెళ్లిపోయారు. పార్వతీశం సోడా తాగి తిరుగుముఖం పట్టాడు.

రూం కెడితే గుర్నాధం లేడు. బహుశా యిందాక కలిసిన అప్పారావుతో ఏదో సినిమా కెళ్ళంటాడు. పార్వతీశం మనస్సు గూడా బాగా లేదు. వద్దన్నకొద్దీ ఉషారాణి నవ్వు గుర్తుకొస్తుంది. ఛి .... ఛి .... ఎంత అవమానం!

సినిమా కెళ్లాలనుకొన్నాడు, బయల్దేరాడు. దార్లో గుర్నాధం కనుపిస్తాడేమోనని చూచాడు గాని ఎక్కడా కనుపించలేదు. టిక్కట్టు తీసుకొని థియేటర్లోకి వెళ్లాడు.

పిక్చరయింతర్వాత అజంతాహోటల్లో భోంచేసి కిళ్లీ వేసుకొని నడక సాగించాడు. మధ్య దార్లో ఉన్నట్టుండి కరెంటాఫయింది. వీధిదీపాలన్నీ ఒక్కమారుగా ఆగిపోయాయి. పార్వతీశానికి భయం వేసింది.

చీకటంటే అతనికి అపరిమితమైన భయం. ఇటువంటి చీకటిలో అరమైలుదూరం అతనికి వందమైళ్లనిపించింది. భయం ఉన్నకొద్దీ, వద్దన్నకొద్దీ—ఎక్కువవుతుంది. భయం మరిచిపోటానికి గాను పాటపాడటం మొదలెట్టాడు. జీవన్మే ఏక్ బార్ ఆనా సింగాపూర్ .... నేనోని నేనో .... నానిన నానా—చరణం పూర్తిగా గుర్తుకు రాకపోవటంచేత పట్టే ట్యూన్ మాత్రమే నోటితోఅంటూ నడుస్తున్నాడు.

సరిగ్గా సూపర్నెంటుగారింటి దగ్గర కెళ్లేసరికి ఆ యింటిముందు ఏదో నీడ కదుల్తున్నట్టనిపించింది. హఠాత్తుగా అతని నోటినుంచి నేనోని నేనో—ఆగిపోయింది. భయం విపరీతంగా ముంచుకొచ్చింది.

దయ్యమా ? దొంగా ?

దయ్యమంటే సైన్సు చదువుకొంటున్న పార్వతీశానికి నమ్మకంలేదు. దొంగైతే ఎలా ? తనను ఆపేసి కత్తి చూపిస్తే ? బాబో !..,తనదగ్గరేముంది. రెండొందలుపై చిలుకు వాచీ, ఎనభై రూపాయలచిల్లర ఉంగరం వెరశి దాదాపు మూడొందలు ఆ దొంగకు చేదా ?—పోనీ తిన్నగా అడిగి తీసుకొంటే పర్వాలేదు. దొంగాడు తిన్నగా అడిగి తీసుకొంటాడని నమ్మకమేవిటి ?

దొంగ కదిలాడు.

సూపర్నెంటుగా రింటివైపు వెడుతున్నాడు.

లైట్లయినా లేవు సరిగ్గా చూద్దామంటే—వాడు సరాసరి సూపర్నెంటుగారింటో కెళ్లి—ఉషారాణిని లేపి నెక్లెసివ్వమంటాడు. ఆమె యివ్వనని కేకవెయ్యబోతుంది. ఆమె సున్నటిమెడ యీ కిరాతకుడి చేతుల్లో నలిగిపోతుం—! ఇంక తను ఆలోచించకూడదు. వెంటనే కలగజేసుకోబోతే వృధాగా ఒక అందమైన అమ్మాయి, తన ప్రాణసమానురాలు చచ్చిపోతుంది. గుర్నాధంకూడా అన్నాడు—సూపర్నెంటుని దొంగాళ్ళు కొట్టేటప్పుడు అడ్డుపడితే—అటో రెండువిధాలా

లాయరు ముద్దాయిని పరీక్షిస్తూ "నువ్వు మొన్న సోమవారంనాడు కల్లుపాక దగ్గర ఉన్నావుకదూ." అని అడిగేడు.

ముద్దాయి:- "అవునండీ మీరు వెళ్ళిపోతుంటే నేనక్కడికి వచ్చేను కదండీ."

రత్నామహీధర్ (హైదరాబాదు)

లాభం. ఆలశించకూడదు.

గబగబా వెళ్ళాడు. గట్టిగా ఆ వ్యక్తిని వాటేసుకొన్నాడు. అరవబోయాడు గట్టిగా. కాని—ఆ వ్యక్తి చాచి చేత్తో ఒక్కపెట్టు పెట్టాడు. కళ్ళు కట్టు గ్రమ్మాయి (అసలే చీకటి). తల గిర్రున తిరిగింది. నిలబడలేక నిలువునా కూలిపోయాడు పార్వతీశం.

టైమెంతయిందో తెలియదుగాని ఆ యింట్లో లైట్లు వెలుగుతున్నాయి. బెడ్‌మీద పార్వతీశం పడుకొన్నాడు. అతని కిప్పుడిప్పుడే స్పృహ కలుగుతోంది. కదలబోయాడు. నొప్పిపుట్టింది. మెడంతా వాచినట్టయింది. చుట్టూ చూడబోయాడు. తన కెదురుగా గుర్నాధం కనుపించేసరికి పోతున్న ప్రాణం లేచి వచ్చినట్టయింది. "చంపేశావ్రా గురూ!" కళ్లల్లో నీళ్ళు తిరుగుతూండగా కేకలాటిది పెట్టాడు. గుర్నాధం సూపర్నెంటు గారికి చెప్పటం మొదలెట్టాడు.

"ఆ రోజునుంచీ వీ డిలాగైపోయాడు సార్. పెళ్ళాం బొమ్మంటే తగని ప్రాణం. ఉన్న ఆ ఆస్తి కంతటికీ వాడే వారసుడు. పాపం—కన్ను మూసింది. వీడేమో నాకు ఆస్తి వద్దూ పాడు వద్దూ, బొమ్మ గావాలని ఒకటే గోల. ఎలాగైతేనేం మంచి మాటల్తో నచ్చించి నాతోపాటు చదువుకోటానికి యీవూరు పంపారు. పెద్దదిక్కు లేకపోవడంనుంచి నేనే అన్నీ చూస్తున్నా. ఒక్కడినీ ఎక్కడకూ వెళ్ళొద్దురాంటే వినడు. వాడి బొమ్మ లాటివాళ్లెవళ్లయినా కనుపిస్తే—గుండె పగిలేంతవరకూ ఏడుస్తాడు. బహుశా ఆ చీకటిలో మిమ్మల్ని బొమ్మగా భావించిఉంటాడు. మీరూ ఆవిడంత లావుగానే ఉంటారులేండి." చివర్ని నవ్వాడు గుర్నాధం.

ఏవిటి వీడు కథ చెపుతున్నాడా ? అసలిది ఎవరిల్లు ? ఆ దొంగాడేమైపోయాడు.

"సాయంత్రంకూడా యితన్ని చూచాను. కాస్తలో రిక్షాకింద పడిపోయేవాడే. పాపం .... అయినా పోయిన బొమ్మకోసం మరీ ఇంత చిన్న పిల్లాడిలా మనసు పాడుచేసుకోకూడదు."

సూపర్నెంటుగారి మాట గుర్తుపట్టగానే దిగ్గున లేచాడు. గుర్నాధం కూర్చోమంటూ పడుకోబెట్టాడు.

"అసలు నా చేతివాటం కాస్త గట్టిదండి. చిన్నప్పట్నుంచి కసరత్తూ అదీ చేసున్నవాళ్ల మాయె మరీ.—"

"ఆయ !" సూపర్నెంటు దగ్గర ఋణానుబంధం కలగజేసుకోటమెలాగని పథకంతయారు చేసుకొంటున్నాడు గుర్నాధం. "మీ రాకపోతే అనవసరంగా ప్రాణం పోగొట్టుకొనేవాడు."

'అమ్మ బాబో !" పార్వతీశం లోన అనుకొన్నాడు. ఇంతకీ దొంగ అని భ్రమించింది సూపర్నెంటుని చూచా – ఒక్కొక్కటి గుర్తు చేసుకొంటూన్నాడు పార్వతీశం. ఇప్పుడంతా అర్థమయ్యింది. గుర్నాధం (తన గురించి) సూపర్నెంటు గారికి 'కోస్తున్నా' దన్నమాట. గుడ్...

"ఎలా ఉందిరా ?" పార్వతీశం ఆలోచనల మధ్య గుర్నాధం ఆర్తోక్తిగా అడిగాడు.

"ఫర్వాలేదు" నవ్వాడు. లేచి కూర్చున్నాడు. "దెబ్బ మాత్రం..."చెప్పటానికి సిగ్గుపడ్డాడు పార్వతీశం.

"ఎక్స్యూజ్మీ మిష్టర్ పార్వతీశం. అనవసరంగా చెయ్యిజేసుకున్నాను." సూపర్నెంటు సంజాయిషీ లాంటిది చెప్పుకొన్నాడు.

"ఫర్వాలేదండీ—మీకు శ్రమనిచ్చాను. శలవు మరి." పార్వతీశం వెళ్లబోయాడు.

"ఇఫ్ యూ డోంట్ మైండ్—యీ రాత్రికి యిక్కడే ఉండిపోవచ్చు."

"ఓయమ్మో ! ఇదంతా మన మంచికే నన్న మాట" అని లోపలనుకుని ప్రకాశంగా 'పర్వాలేదండి రూం కెడతా' నన్నాడు.

క్షణం గడిచిం తర్వాత—

"మీ రూం ప్రక్కస్ట్రీటే నట. సాయంత్రాలు తీరుబడిగా వుంటే యిక్కడకు రండి—నాకూ కాలక్షేపం జరిగినట్టుంటుంది."

"అలాగేనండి తప్పకుండా వస్తాను."

"చూడండి గుర్నాధం. సర్వీసు పూర్తయిన వాళ్ళం. మరీ మోనాటనస్ ఫీలవుతూంటాం. కాస్త రిలాక్సివ్వటానికి ఏదో బాతాఖానీలాటిది కావాలాయె. ఏవంటారు ?" సూపర్నెంటన్నారు.

"ఆయ—అంతేనండి"తలూపాడు గుర్నాధం.

ఇద్దరు మిత్రులూ గుడ్‌నైట్ చెప్పి యింటికొచ్చారు.

* * *

రోజులు గడిచాయి. సూపర్నెంటుగారికీ యిద్దరు మిత్రులకీ మధ్య బాగా పరిచయ మేర్పడ్డది. గుర్నాధం సూపర్నెంటుగారి దగ్గర్నుంచి అప్పుడప్పుడూ అప్పులుగూడా పుచ్చుకొంటూన్నాడు.

పార్వతీశం యీ గడిచిన రోజుల్లో ఉషారాణితో పరిచయం చక్రవడ్డీలా పెంచుకొన్నాడు. రెండు మూడు సార్లు సూపర్నెంటుగారి ఫామిలీతో పాటు సినిమా కెళ్లాడు. నాలుగైదు సార్లు పిక్నిక్‌కు వెళ్లాడు.

సూపర్నెంటుగారి ఫామిలీ అంతటికీ పార్వతీశం మీద అభిమానం దినదినాభివృద్ధిచెందింది.

—ఆరోజు పార్వతీశం సూపర్నెంటుగారింటి కెళ్ళాడు. ఆయన స్నానంచేస్తున్నారని ఉష చెప్పింది ఇద్దరూ కేరమ్స్ ముందేసుకున్నారు. ఆడుకోవాలని ఉన్నా మాటాడుకోటం మొదలెట్టారు. మాటలమధ్యలో ఉష అంది—

"మీరు పెళ్ళెప్పుడు చేసుకొంటారు ?"

ఉలిక్కిపడ్డాడు పార్వతీశం. ఆమెవైపు చూశాడు. నీటిలోంచి బయటపడ్డ చిన్నసైజు చేపల్లాగా మిలమిలమన్నాయి ఆమెకళ్ళు. అతను జవాబు చెప్పాడు.

"నా కిష్టమైన అమ్మాయి దొరికినప్పుడు."

"ఎలా ఉండాలి మీ కాబోయే శ్రీమతి ?"

"నా సంగతి వదలిపెట్టి ముందు మీ విషయం చెపుదురూ."

ఆమె చూపును కిందికి దించి, సిగ్గుతో తలను కూడా దించింది

"ఉషా !"—పార్వతీశం లాలనగా అన్నాడు.

"ఇష్—నాన్న వస్తున్నారు—" ఉష లేడిపిల్లలా లేచి పారిపోయింది.

"గేము నీదా ? అమ్మాయిదా ?" వస్తూనే అడిగారు సూపర్నెంటు.

"ఇంకా మొదలెట్టలేదండి."

"మరింతసేపట్నుంచి హస్కులో పడ్డారన్న మాట. బావుంది ... బావుంది" ఉత్సాహన్యానికి ఘొల్లున నవ్వారు సూపర్నెంటు.

"అవునోయ్—అడగటం మరచాను. ఎలా చదువుతున్నారు ? పరీక్షలు దగ్గరడ్డాయి కదూ !"

"బాగానే చదువుతున్నామండి."

"గుడ్. చదవండి. చదవండి. క్లాసు రావాలి. లేకపోతే మీ యిద్దరి చెవులూ మెలి పెట్టేస్తా జాగ్రత్త" మళ్లీ నవ్వారు.

ఏమి టీయ నుద్దేశ్యం?

"ఆ...నిన్నెంతవరకు చెప్పాను—" ఉష తెచ్చిన కాఫీ ఇద్దరూ తీసుకొంటూండగా అడిగారు సూపర్నెంటు.

"అతను. అరె .... నెంబరు సెవంటీఫోర్ కేడీ బరంపురంలో ఉన్నట్టు తెలిసింది."

"కరెక్ట్. మంచి జ్ఞాపకశక్తి నీది. సరే. ముందు కాఫీతాగు. తర్వాత జరిగింది చెప్తాను. అరె ..అలా నుంచున్నావే ఉషా ! నువ్వు కూడా కూర్చో. ఏవిటో యీ ముసలాళ్లన్నా, వాళ్ల మాట లన్నా కుర్రకారుకు గిట్టవుగదా !"

"నా కిష్టమేనండి" మంచి ఒబీడియంటులా చెప్పాడు పార్వతీశం.

"నువ్వు కాదోయ్ — అమ్మాయిలాటివాళ్ల విషయం. ఆ...అతను బరంపురంలో ఉన్నట్టు తెలిసిం తర్వాత" ఆయన అనుభవం చెప్పటం ప్రారంభించాడు.

* * *

పరీక్షలైం తర్వాత పార్వతీశం గుర్నాధంతో యింటి కెళ్ళాడు. చెల్లాయి పెళ్ళికోసం నరం జామా చేరదీయటంలో మునిగిపోయారు మిత్రద్వయం పెళ్ళింకా వారం రోజు లుండనగా ఇంట్లో హడావిడి ఎక్కువయింది బాబాయి, పెదనాన్న, అత్తయ్య, పెద్దన్నయ్య—అంతా వచ్చారు. పిల్లలతో కాలక్షేపం బాగా జరుగుతోంది.

పెళ్లిరోజుకు ముందు రోజు!— మిత్రద్వయం అలా కాలువ గట్టువైపు షికారెళ్లారు. బాగా చీకటిపడేంతవరకూ లోకాభిరామాయణం మాటాడుకొని తిరుగుముఖం పట్టారు.

ఇంటికొచ్చి చూచేసరికి మిత్రు లిద్దరూ ముక్కులమీద వేలేసుకుని ఖంగారు కాస్త ఎక్కువగా తిన్నారు.

ఉషారాణి సుశీల చెల్లాయితో ఏదో నవ్వుతూ చెబుతూంది అలా చెపుతూన్న ఉష యిల్లా ఒకసారి

(43-వ పేజీ చూడండి)